www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
27 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



'భవ్యశ్రీ నిందితులను ఉరితీయాలి'

చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురంలో అతి కిరాతకంగా హత్యకు గురైన భవ్యశ్రీ నిందితులను ఉరితీయాలని వడ్డెర వృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది.

3



హెచ్ఎండీఏ మా ప్లాట్లను ఆక్రమిస్తోంది..

న్యాయబద్ధంగా కొనుగోలు చేసిన తమ ప్లాట్లను హెచ్ఎండీఏ ఆక్రమిస్తోందని, రూపాయి రూపాయి కూడబెట్టి కొనుక్కున్న ప్లాట్లను తమకు ఇప్పించాలని తెల్లాపూర్ సాయిబాబా నగర్ కాలనీ వాసులు అభ్యర్థిస్తున్నారు.

3



పెత్తందారి ప్రభుత్వాన్ని గద్దెదించుదాం

- బడుగు బలహీన వర్గాలను ఏకం చేద్దాం.
- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపు.

3





# అయ్యప్ప సొసైటీ
# అక్రమాల కుప్ప

## గురుకుల్ ట్రస్ట్ భూముల్లో అక్రమార్కుల దర్జా

- నాడు కూల్చివేసిన చోట నేడు భారీ భవన నిర్మాణాలు
- చేతులు మారుతున్న స్థలాలు ఆపై అక్రమ నిర్మాణాలు
- తెర వెనక పలువురు కీలక నాయకులు
- అధికారుల అండ అవినీతి దందా
- ఒక్కో ఫ్లోర్ కు లక్ష నుంచి 5 లక్షలు వరకు వసూళ్లు

2

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- ఎన్ఎంఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**పటాన్ చెరువిశాలభారతి:** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదామని ఎన్ఎంఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 128వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చిట్కుల్ గ్రామంలో ని ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద నీలం మధు ఆధ్వ ర్యంలో ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ

..మిగతా |2| లో




## మహిళల స్వయం ఉపాధి కల్పనే ప్రభుత్వ ధ్యేయం

- మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి
- సీఎం కేసీఆర్ మహిళల పక్షపాతి
- మొదటి విడతలో ఉచితంగా 100 మంది లబ్దిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మహిళల స్వావలంబన,ఆర్థిక పురోగతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మంగళవారం మియాపూర్ లోని ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

..మిగతా |2| లో



## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- **ఎన్ఎంఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్**
- **చిట్కుల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

**పటాన్ చెరువిశాలభారతి:** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదామని ఎన్ఎంఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 128వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చిట్కుల్ గ్రామంలోని ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద నీలం మధు ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీల మధు మాట్లాడుతూ తెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని కొనియాడారు. దొరల అధీనంలో ఉన్న భూములను పేదలకు పంచి తమ సమాజ స్థాపనకు ధీర వనిత ఐలమ్మ కృషి చేశారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ ధైర్యసహసాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని చెప్పారు.nచాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో రాష్ట్రంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని గత సంవత్సరం చిట్కుల్ గ్రామంలో ప్రతిష్ఠించామని ఆయన గుర్తు చేశారు. అదే పోరాట పటిమ, ధైర్యాన్ని స్ఫూర్తిగా చేసుకుని తాము సైతం ముందుకు వెళ్తున్నానని తెలిపారు. బహుజనులు చట్ట సభల్లో వెళ్తేనే బడుగు వర్గాలకు సమన్యాయం దొరుకుతుందన్నారు. సబ్బండ వర్గాల ప్రజల ఆశీర్వాదంతో అందరితో చర్చించి త్వరలో తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలిపారు పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, కృష్ణ, భుజంగం, వెంకటేశ్, రాజ్ కుమార్, యాదగిరి, ఆంజనేయులు, మాజీ పిఏసీఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, మన రజకసంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్,.బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్, గౌరీ శంకర్, అనిల్, సంఘం సభ్యులు సత్తయ్య, అర్జున్, బాబు, శేఖర్, కిషోర్, గోపి, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## మహిళల స్వయం ఉపాధి కల్పనే ప్రభుత్వ ధ్యేయం

- **మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి**
- **సీఎం కేసీఆర్ మహిళల పక్షపాతి**
- **మొదటి విడతలో ఉచితంగా 100 మంది లబ్దిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ**
- **ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మహిళల స్వావలంబన,ఆర్థిక పురోగతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.మంగళవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా 100 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,రాగం నాగేందర్ యాదవ్,నార్నె శ్రీనివాస రావు,మంజుల రఘునాథ్ రెడ్డి,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి,సూపరింటెంట్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి లబ్దిదారులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ మహిళలకు ఉచితంగా 100 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమని తెలిపారు,నేడు పేద మహిళల జీవితాలలో వెలుగులు నింపిన రోజని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశంను ప్రభుత్వం కలిపించిందని, దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు తమ స్వంత కాళ్ళ పై నిలబడి కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మహిళలను అన్ని రంగాల్లో ముందు నిలిచేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# అయ్యప్ప సొసైటీ అక్రమాల కుప్ప

- **గురుకుల్ ట్రస్ట్ భూముల్లో అక్రమార్కుల దర్జా**
- **నాడు కూల్చివేసిన చోట నేడు భారీ భవన నిర్మాణాలు**
- **చేతులు మారుతున్న స్థలాలు ఆపై అక్రమ నిర్మాణాలు**
- **తెర వెనక పలువురు కీలక నాయకులు**
- **అధికారుల అండ అవినీతి దందా**
- **ఒక్కో ఫ్లోర్ కు లక్ష నుంచి 5 లక్షలు వరకు వసూళ్లు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

ఇంతకుముందు కూలగొట్టిన గురుకుల్ భూముల్లోనే అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఐదు నుంచి ఏడు అంతస్తుల ఎత్తున విలాసవంతమైన భారీ భవంతులు వెలిశాయి. వెలుస్తున్నాయి కూడా.! గురుకుల్ ట్రస్ట్ భూములు ఉన్న సర్వే ఆఫ్ ఇండియా,అయ్యప్ప సొసైటీల్లో గతంలో కూల్చివేసిన అనేక భవనాలు ఇప్పుడు మళ్లీ అంతకు రెట్టింపు ఎత్తులో నిర్మాణం అవుతున్నాయి. ట్రస్ట్ భూముల్లో ఎలాంటి కట్టడాలు నిర్మించకూడదని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా పట్టించుకునే వారు లేరు. అక్రమ నిర్మాణాల గురించి తెలిసినా అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. తెలంగాణ రాష్ట్రం అప్పుడే ఏర్పడింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ 2014, జూన్ 2 న, అధికార పగ్గాలు చేపట్టారు. సరిగ్గా ఇరవై ఒకటో రోజు అంటే జూన్ 23న పోలీసు ఉన్నతాధికారులు,మంత్రులు, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గురుకుల్ ట్రస్ట్ భూములను రక్షించాలని ఆదేశించారు. అయ్యప్ప సొసైటీ లోని అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు. అనేక అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. స్థానికుల నుంచి వ్యతిరేకత వచ్చినా అక్రమ నిర్మాణాలను సహించేది లేదంటూ జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులను రంగంలోకి దింపి మరీ కూల్చివేశారు. చూస్తూ ఉండగానే ఏడేళ్లు గడిచాయి. గురుకుల్ భూముల్లో గతంలో 24 నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు.11 భవంతుల కు తాళాలు వేశారు.మరి కొన్ని ఇళ్లకు నీరు,కరెంటు కనెక్షన్లు నిలిపివేశారు.అక్రమ నిర్మాణాలను గుర్తించిన ఇళ్లు, భవంతులపై ఇవి అక్రమ నిర్మాణాలు అని రాశారు. ఒక్క అయ్యప్ప సొసైటీలోనే 125 భవనాలపై ఇలా అక్రమ నిర్మాణాలు అంటూ రాశారు. కొందరు బలహీనులు, అండదండా లేనివారు కొట్టేసిన ఆ మొండి గోడలు చూస్తూ దిగాలుగా గడుపుతుంటే, కొందరు మాత్రం నేతలు, అధికారుల ప్రోద్బలంతో గతంలో కూల్చివేసిన స్థలాల్లోనే ఇప్పుడు మరి కొందరు దర్జాగా మళ్లీ నిర్మాణాలు చేపట్టారు. అయ్యప్ప సొసైటీ లో 24 చోట్ల అక్రమ నిర్మాణాలను కూల్చివేయగా వాటిలో 19 చోట్ల పెద్ద,పెద్ద భవంతులు వచ్చేశాయి. సగం కొట్టిన భవనాలపై మరిన్ని అంతస్తులు వెలిశాయి. ఎలాంటి సెట్ బ్యాకు లేకుండానే పెద్దపెద్ద భవంతులు నిర్మిస్తున్నారు. ఇందులో పెద్ద తలకాయలు పేర్లు కూడా వినిపిస్తున్నాయి. బంధువులు,బామ్మర్దులు, అత్తమామల పేర్లతో అధికారులు, నేతలు విచ్చలవిడిగా నిర్మాణాలు చేపట్టారు. అయ్యప్ప సొసైటీ ప్రధాన రహదారి పై ఏడేళ్ల కిందట ఇళ్లు ఉండేవి. వాటి స్థానంలో ఇప్పుడు అపార్ట్మెంట్ లొచ్చాయి.ఇందుకు కారణం లేకపోలేదు.కూల్చివేతలు తర్వాత అత్యధిక స్థలాలు ఇక్కడ చేతులు మారాయి. ఉదాహరణకు ఇక్కడ రాయలసీమకు చెందిన వ్యాపారికి ఇక్కడ నాలుగు ప్లాట్లు ఉండేవి. వాటన్నింటిని ఆయన 20162017 మధ్యన తక్కువ ధరకే తెగి నమ్ముకోవాల్సి వచ్చింది. వాటి స్థానంలో ఇప్పుడు అపార్ట్మెంట్లు వెలిశాయి.గజం రూ.15 నుండి 20 వేలకు అమ్ముకుంటే, ఇప్పుడు అక్కడ రూ. 90 వేలకు పైనే పలుకుతోందని వాపోయారు. ఇటువంటి లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగాయి. వీటి వెనుక కొందరు రాజకీయ నేతలు,అధికారుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సాధారణంగా అనుమతి లేనిదే ప్రహరీ గోడ నిర్మించేందుకు కూడా జిహెచ్ఎంసి,రెవిన్యూ సిబ్బంది అంగీకరించరు. కానీ ఇలా చేతులు మారిన స్థలాలలో ఆగమేఘాలపై నిర్మాణాలు సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ఏకంగా 5 నుండి 7 అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి.

**కొందరికి కల్పవృక్షం గా మారిన అయ్యప్ప సొసైటీ...**

ప్రజా ప్రతినిధుల నుంచి మీడియా ప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరికి అయ్యప్ప సొసైటీలోని అక్రమ నిర్మాణాలు కల్పవృక్షంగా మారాయి. నిర్మాణం చేపట్టే స్థలాన్ని బట్టి వీరు వసూళ్లు చేస్తున్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు, స్థానిక నేతలు కలిసి ఈ దందా నిర్వహిస్తున్నారు. ఫ్లోర్ కు ఇంతా అని ధర నిర్ణయిస్తున్నారు. భవంతుల సైజును బట్టి రూ. లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. పెద్ద,పెద్ద నిర్మాణాలకు సైతం 15 రోజులకు ఒకసారి వచ్చి వసూలు చేస్తున్నారు. వీటిని స్థానికంగా ఉన్న అన్ని శాఖలకు చెందిన వారు పంచుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఇక ఇక్కడ కొంత మంది విలేకరులు అక్రమ నిర్మాణదారులతో మూలాఖత్ అయ్యి,బిల్డర్లకు అధికారులకు మధ్య, మధ్యవర్తిత్వం నెరిపి భారీ మొత్తంలో వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**నిర్మాణాలు చేపట్టకూడదని నిషేధం ఉన్నా బేఖాతరు...**

గురుకుల్ ట్రస్ట్ భూములకు సంబంధించి ట్రస్టుకు, ప్రభుత్వానికి ఆయా సొసైటీలకు మధ్య కోర్టులో వివాదం నడుస్తోంది.ఇక్కడ నిర్మాణాలు చేపట్టడంపై కోర్టు నిషేధం విధించింది. ఇక్కడ స్థలాలు కొన్నవారికి క్రమబద్ధీకరించి వచ్చిన సొమ్ముతో ట్రస్ట్ కు భూములు కొనివ్వాలని కోర్టు 2015లో ఆదేశించింది. దీనిపై కొందరు రివ్యూ పిటిషన్ వేశారు. వీటిని కూడా హైకోర్టు కొట్టేసింది. అయితే ఈ భూములకు సీలింగ్ వర్తిస్తుందని అందువల్ల వాటిని అమ్మగా వచ్చే ఆదాయం తమకే దక్కాలని ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీంతో వివాదం పరిష్కారం అయ్యేంతవరకు ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు ఆదేశించింది. అయినా నిర్మాణాలు ఆగలేదు సరికదా రోజురోజుకు విచ్చలవిడిగా నిర్మిస్తూనే ఉన్నారు. ఇకనైనా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం.





విశాలభారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
03
బుధవారం,
27 సెప్టెంబర్ 2023
హైదరాబాద్

# రైల్వే అండర్ బ్రిడ్జి వరదకు శాశ్వత పరిష్కారం

- లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కల్వర్ట్ పనులు
- జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలన



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దాదాపు గడిచిన 9 ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని అసంపూర్తిగా ఉన్న పనులను కూడా త్రికరణ పూర్తి చేసే ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రూ. 4 కోట్ల అంచనావ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను మంగళవారం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వర్ట్ పనులను త్వరితగతిన చేపట్టాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించి ఎక్కడ రాజీ పడకూడదని, పూర్తి చేయాలని,అధికారులకు తెలిపారు.కల్వర్ట్ నిర్మాణం పై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు.ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఎంతో మంది ప్రయాణికులకు,వాహనదారులకు,సాంత్వన లభిస్తుందన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని, సమస్యలకు పరిష్కారం చేసిచూపుతామన్నారు.వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు,వాహనదారులకు,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడేవారని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,ముంపు సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ శ్రీనివాస్, శ్రీకాంతిని, డీఈ దుర్గ ప్రసాద్, ఏఈ సునీల్,సంతోశ్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ ఏసీపీ మెహ్రా,టీపిఎస్ రవీందర్,మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి గారు,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్,పొడుగు రాంబాబు, కృష్ణ యాదవ్,నటరాజు,లింగం శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, రమణయ్య,నరేందర్ బల్లా, సందీప్ రెడ్డి,అవినాష్, కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఎండీఏ మా ప్లాట్లను ఆక్రమిస్తోంది..

- ప్లాట్లను కాపాడి మాకు న్యాయం చేయండి
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి తెల్లాపూర్ సాయిబాబా నగర్ కాలనీవాసుల వినతి

**పటాన్చెరువిశాలభారతి:** న్యాయబద్ధంగా కొనుగోలు చేసిన తమ ప్లాట్లను హెచ్ఎండీఏ ఆక్రమిస్తోందని, రూపాయి రూపాయి కూడబెట్టి కొనుక్కున్న ప్లాట్లను తమకు ఇప్పించాలని తెల్లాపూర్ సాయిబాబా నగర్ కాలనీ వాసులు అభ్యర్థిస్తున్నారు. ఈ విషయమై మంగళవారం పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు కొండల్ రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ సాయిబాబా నగర్ కాలనీలో 1980 నుండి 1985 లోనే ప్లాట్లను రిజిస్టర్ చేసుకున్నామని తెలిపారు. ఇప్పటి వరకు టైటిల్ ప్లాట్ల ఓనర్ల పేరుపైనే ఉన్నాయని 2014 లో హెచ్ఎండీఏ తమ ప్లాట్లు, వారివంటూ కోర్టుకు వెళ్లారని అన్నారు. దీనిపై విచారించిన కోర్టు ఆ ప్లాట్లను తమవిగా నిర్ధారిస్తూ హెచ్ఎండీఏకు ప్లాట్లను అప్పజెప్పడానికి నిరాకరిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. 2022 లో కూడా ఒకసారి అదే తీర్పును ఇస్తూ ప్లాట్ ఓనర్స్కి ప్రత్యామ్నాయం చూపాలని ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. అయినా కోర్టు ఆర్డర్లను బేఖాతరు చేస్తూ హచ్ఎండీఏ తమ ప్లాట్లను అన్యాయంగా ఆక్రమించి అక్కడ నర్సరీ ఏర్పాటు చేస్తోందని వారు అవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ ప్లాట్లను హెచ్ఎండీఏ నుండి కాపాడి తమకు అప్పగించాలని వారు కోరారు. కోర్డు ఆర్డర్లు పరిశీలించిన ఎమ్మెల్యే ప్లాట్ ఓనర్లకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# పెత్తందారి ప్రభుత్వాన్ని గద్దెదించుదాం

- బడుగు బలహీన వర్గాలను ఏకం చేద్దాం.
- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపు.
- అప్పారెడ్డిగూడలో చాకలి ఐలమ్మ నూతన విగ్రహావిష్కరణ.





**షాద్ నగర్, విశాలభారతి:** బలహీన వర్గాలను అధికారానికి దూరం చేసి పెత్తందారులుగా చలామణి అవుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని,బడుగు బలహీనవర్గాలను ఏకంచేసి రాజ్యాధికారాన్ని అందరికి దక్కేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ నూతన విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన బహిరంగ సభలో వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. అడుగడుగునా దోపిడీ, దౌర్జన్యాలు, పాలకుల అక్రమాలు ఎండగట్టి కాంగ్రెస్ గెలిచేందుకు కంకణ బద్ధులై ముందుకు రావాలని శంకర్ కోరారు. బడుగు బలహీన వర్గాలను అధికారానికి దూరం చేసి పెత్తందారులుగా చలామణి అవుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని,అధికార పార్టి దాష్టికాలు మితిమీరి పోయాయని బడుగులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బడుగు బలహీన వర్గాలపై వివక్ష కనపరుచుతున్న ఈ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఐలమ్మ ఆశయ సాధనలో vనియోజకవర్గం అంతటా కాంగ్రెస్ పార్టీని బలపరుచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీపీ శ్రీనివాస్ దుద్దెల, కాంగ్రెస్ నాయకులు అశోక్ గౌడ్, బాలరాజు గౌడ్,అందె మోహన్, అర్జున్ లక్ష్మణ్, శ్రీనాథ్, రాజు, జుట్టు నరసింహ, యాదయ్య, తుపాకుల శేఖర్, చిలకమ్రి నరసింహులు, శేఖర్, తీగపూర్ ఆంజనేయులు, యాదగిరి, ఉప సర్పంచ్ సీతారాములు,లింగారెడ్డి గూడ అశోక్, నరసింహ, దేవగిరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# 'భవ్యశ్రీ నిందితులను ఉరితీయాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురంలో అతి కిరాతకంగా హత్యకు గురైన భవ్యశ్రీ నిందితులను ఉరితీయాలని వడ్డెర వృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలంటూ తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి పల్లపు విఘ్నేష్ మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులపై దాడులు పెరిగాయని ఆరోపించారు. ఎన్ని ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం సీనియర్ నాయకులు గండికోట సత్యం, గండికోట కృష్ణ, తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు నర్ర పాండు, నాయకులు నర్ర శ్రీధర్, వేముల మల్లేష్, పల్లపు మల్యాద్రీ, ఓర్పు వెంకటేష్, ఓర్పు శ్రీను, వరికుప్పల శ్రీకాంత్, సందీప్, వేముల వాసు, వరికుప్పల వెంకటేష్, బొదాసు నగేష్, బోదాసు గిరి, రేపని రాములు, వరికుప్పల నవీన్, బోదాసు సదయ్య, వరికుప్పల చిరంజీవి, వరికుప్పల నర్సింహ, ఓర్పు శేఖర్, లాలూ, బొంత విష్ణు, బీఆర్ఎస్ నాయకులు గుండ్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది పేదలకు వరం




**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.నియోజకవర్గ పరిధిలోని ఎంఏ నగర్ కు చెందిన భవాని కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ.1.5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

అనారోగ్యంకు గుర్రై,ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు.వైద్య చికిత్సకి సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గాంధీలకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు,బ్రిక్ శ్రీనివాస్, కోనేరు ప్రసాద్,కాశినాథ్ యాదవ్, గుమ్మడి శ్రీనివాస్, ఎల్లం నాయుడు,మల్లేష్, మున్నా,కరణ్ సింగ్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.






# సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రామచంద్రపురంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ
- వివిధ కుల సంఘాల భవనాలు ప్రారంభం

**పటాన్ చెరువిశాలభారతి :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని సండే మార్కెట్ ప్రాంగణంలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంగళవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన వీరభద్ర సంఘం, ముదిరాజ్ సంఘం, నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలన్న లక్ష్యంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం వెనుకబడిన కులాల అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ వారి అభివృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు. కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఐలమ్మ చైతన్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్, విశాలభారతి:** తెలంగాణ సాయుధ పోరాటకాలంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కొనియాడారు.షాద్ నగర్ పట్టణంలో మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు.తెలంగాణ మట్టిలోనే పోరాట తత్వం ఉందని చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనమని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ చైర్మన్ నటరాజన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ అనంతయ్య, బిఆర్ఎస్ నాయకులు జూపల్లి శంకర్, పిల్లిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు
- త్వరలోనే చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ




**పటాన్ చెరువిశాలభారతి :** వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూస్వామ్య పెత్తందారుల వ్యవస్థకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిన దీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం చాకలి ఐలమ్మ త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై త్వరలోనే ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. దీంతోపాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో సొంత నిధులతో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, రజక సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి పరీక్షలు

**ప్రజా సేవ చేస్తూ,ముందుకు దూసుకెళ్తున్న సందయ్య మెమోరియల్ ట్రస్ట్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** రోజుకు కొన్ని వందల మందికి ఉచిత వైద్యం అందిస్తూ ఎంతోమంది అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఎం.బిక్షపతి యాదవ్, సెక్రెటరీ రవికుమార్ యాదవ్ లు యాదవ్ అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజాసేవ,అభివృద్ధి, సంక్షేమం చేసేది మేమే మమ్మల్ని ఆశీర్వదించండని ట్రస్ట్ సెక్రెటరీ రవికుమార్ యాదవ్ అన్నారు. పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు చూడాలని,వారు కూడా ప్రపంచ అందాలని చూస్తూ ఆనందంగా జీవించాలనే సదుద్దేశంతో కంటి చూపు మందగించిన వారికోసం మంగళవారం కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ట్రస్ట్ సెక్రెటరీ రవి కుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ యాజమాన్యం మాట్లాడుతూ ఎంతోమంది కంటి చూపు మందగించి సరిగ్గా చూడలేక అంధకార జీవితాన్ని గడుపుతున్న తరుణంలో తమ వంతు సహాయంగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలను అందజేసి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామన్నారు.తాము అందిస్తున్న కంటి అద్దాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజాసేవకైన అభివృద్దైన,చేసేది మేమే మళ్ళీ మమల్ని ఆశీర్వదించండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్,రాధాకృష్ణ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, చెన్నయ్య,సంతోష్ , ఆత్మారావు,వంశీ కుమార్, బన్సీలాల్,మున్నా యాదవ్,చందు,రేఖ,సరోజా రెడ్డి,మేరీ,సంతోష రెడ్డి,పద్మ ఆకుల నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు నిదర్శనంగా వినాయకచవితి ఉత్సవాలు

**బిఆర్ఎస్ యువనేత, ఎంపీపీ వై.రవీందర్ యాదవ్.**



**షాద్ నగర్, విశాలభారతి:** గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలు గ్రామస్తుల మధ్య ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తున్నాయని, అందరు సమిష్టిగా ఉత్సవాలను జరుపుకోవాలని బిఆర్ఎస్ యువనేత, ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ సూచించారు.నియోజకవర్గంలోని ఉప్పరిగడ్డ తాండ, లాల్ సింగ్ తండాలలో గిరిజన నాయకులు చందు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఎంపీపీ రవీందర్ యాదవ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాల్లో అందరూ కలిసి మెలిసి భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ ఉత్సవాల వల్ల గ్రామంలో ఐక్యత పెరుగుతుందని అన్నారు. అందరికీ మంచి జరగాలని వినాయకున్ని కోరుకున్నట్లు తెలిపారు. వినాయక మండపాలను సందర్శించిన ఎంపీపీ రవీందర్ యాదవ్ ను స్థానిక నేత చందు నాయక్, నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గిరిజన నాయకులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారంలో ముందుంటా

**గోపనపల్లిలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** స్థానిక సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ఆయన మంగళవారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గోపనపల్లి లో నెలకొన్న విద్యుత్ సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు.వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు.అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాల బదిలీ,కొత్త స్థంబాల ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్లు,వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేసి, పురాతన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించాలని సూచించారు. అవసరమున్న చోట ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేసి,స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.గృహా వినియోగదారులకు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలన్నారు.అలాగే రోడ్డు మీద అడ్డంగా ఉన్న స్తంబాలను ప్రక్కకు జరిపి,వేలాడుతున్న కరెంటు తీగలను సరిచేయలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డి గిరిజన సీనియర్ నాయకులు,శేఖర్,రంగస్వామి, రమేష్,మధు,వెంకటేష్, శంకర్,శ్రీకాంత్,స్థానిక నేతలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి ఎమ్మెల్యే టికెట్ మహిళల కేటాయించాలి



**అల్వాల్, విశాలభారతి:** తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుకుగా పనిచేసిన మాకు ప్రత్యేక గుర్తింపునిచ్చి మమ్మల్ని మల్కాజిగిరి నుండి ఎమ్మెల్యే టికెట్ ను ఉద్యమకారులకే కేటాయించాలని గుట్టిముక్కల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 2014 నుండి ఇప్పటివరకు కేసీఆర్ మాటలను శిరసావహిస్తూ టీఆర్ఎస్ పార్టీకి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది జరగకుండా పార్టీలో మేము పార్టీని మా భుజాలు స్కందాల పైన వేసుకుని ఉన్నామని ఇప్పుడు మాకంటూ ఒక గుర్తింపు కావాలి ఇప్పటికైనా మాకు న్యాయం చేసి కేసీఆర్, కేటీఆర్ ఇప్పటికైనా మమ్మల్ని జ్ఞాపకం చేసుకొని బీసీ మహిళ ఎమ్మెల్యే టికెట్ మాకే కేటాయించాలని విలేకరుల సమావేశం తెలియజేశారు పాల్గొన్నవారు ప్రసాద్, సత్తయ్య, సంపత్, లలిత, లలిత, సావిత్రి, నాయకులు కార్యకర్తలు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.



# జీ ప్యాట్ మార్గదర్శన్ పుస్తకాన్ని ఆవిష్కరించిన మంద సంజీవ రెడ్డి

**బొడుప్పల్ ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో రోజ రోజుకు విస్తరిస్తున్న ఫార్మసి రంగంలో వినూత్న ప్రయోజనాలు పెంపొందించడానికి రుపోందించిన జీ ప్యాట్ మార్గదర్శన్ ఎంతగానో దోహదపడుతుందని బీఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు.బోడుప్పల్ నివాసి డాక్టర్ మునిజా ఫార్మసి విద్యార్థులు పోటి పరీక్షలలో సులువుగా అర్దం చేసుకునే విధంగా రుపోందించిన జీ ప్యాట్ మార్గదర్శన్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగిన డాక్టర్ మునిజా అనేక ఆటంకాలను అధిగమించి ఫార్మసిలో పరిశోధన పూర్తి చేసి భవిష్యత్తు తరాల విద్యార్థులకు ఉపయోగపడేలా జీప్యాట్ మార్గదర్శన్ ను రుపోందించడం అభినందనీయమని అన్నారు.మునిజా భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన ఆవిష్కరణలు చేపట్టాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు కాటపల్లి రాంచంద్రారెడ్డి, కొత్త చక్రపాణి గౌడ్,రాసాల మహేష్ యాదవ్, నర్సింగ్ సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న గవర్నర్ తమిళిసై

- గవర్నర్ చర్య సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం
- బలహీన వర్గాలను అణిచివేసే కుట్ర సహించం
- ప్రజా ప్రయోజనాల బిల్లులను వ్యతిరేకించడం సరికాదు
- కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ అభ్యర్థిత్వలను తిరస్కరించడం బడుగులపై కక్ష సాధింపే
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి:** రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ రాజకీయ విమర్శలు చేస్తూ, ఫక్తు రాజకీయ నాయకురాలు వలె ప్రజాస్వామ్య యుద్దంగా ఎన్నికైన ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ, ప్రజా ప్రయోజనాల బిల్లులను తిరస్కరిస్తూ రాష్ట్ర గవర్నర్ తమిళిసై అధికార బిజెపి పార్టీ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. మంగళవారం పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర కేబినెట్ సుదీర్ఘ సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలతో బడుగు బలహీన వర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యే, ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ కుమార్ లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రభుత్వం నామినేట్ చేస్తే.. వారి అభ్యర్థిత్వలను తిరస్కరించడం గవర్నర్ ఏకపక్ష నిర్ణయాలకు అద్దం పడుతోందని మండి పడ్డారు. బిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నారన్న కారణంతో అభ్యర్థిత్వలను తిరస్కరిస్తే ఒక రాజకీయ పార్టీకి ఉపాధ్యక్షురాలుగా పని చేసిన వ్యక్తి గవర్నర్ గా నియమించడం సమంజసమా అని ప్రశ్నించారు. తమిళిసై మొదటి నుంచి తెలంగాణ ప్రగతికి వ్యతిరేకంగా పని చేస్తున్నారన్న ఆయన, ఇప్పటికే పలు కీలక బిల్లులు గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారని మండిపడ్డారు. తెలంగాణ విషయంలో గవర్నర్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, గవర్నర్ కక్ష పూరితంగా వ్యవహరించడం సరికాదని హెచ్చరించారు. రాజకీయాలపై ఆసక్తి ఉంటే.. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేసి, సత్తా నిరూపించుకోవాలని సూచించారు. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ 40 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ, ఒకసారి ఎమ్మెల్యేగా, కార్మిక నాయకుడిగా, ఇరుకుల సామాజిక వర్గం ప్రతినిధిగా, మెట్రో రైల్ సాధన సమితి అధ్యక్షుడిగా పనిచేసి బడుగు బలహీన వర్గాలకు ప్రతినిధిగా పనిచేస్తూ సాధారణ జీవితం గడుపుతున్న వ్యక్తి అని కొనియాడారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో వివాదాలకు తావు లేకుండా, అవినీతికి తావివ్వకుండా పూర్తి పారదర్శకతతో పని చేసిన నాయకుడు కుర్ర సత్యనారాయణ అని అన్నారు. వీటితో పాటు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా వెన్నవరం భూపాల్ రెడ్డిని నియమిస్తూ సీఎం కేసీఆర్ పంపించిన బిల్లును సైతం గవర్నర్ ఆమోదించకపోవడం ఆమె కక్షపూరిత చర్యలకు నిదర్శనం అన్నారు. గవర్నర్ తమిళసై మరోమారు పునరాలోచించి అభ్యర్థిత్వలను ఆమోదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగించే వినాయకుడి లడ్డూ ప్రసాదం పరమ పవిత్రం

**కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి**





**మేడిపల్లి,విశాలభారతి:** విఘ్నాలు తొలగించే వినాయకుడి లడ్డూ ప్రసాదం అంటే భక్తులందరికీ పరమ పవిత్రం అని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ అశోసియేషన్ వారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హోల్ వద్ద ప్రతిష్టించిన గణపతి నిమర్జన కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏడూ రోజులు స్వామి వారి పూజలు అందుకున్న పవిత్రమైన లడ్డును 55,000రూ దాచేపల్లి రాజేశ్వరి హరిశంకర్రావు దక్కించుకున్నారు.ఈ పవిత్రమైన లడ్డును కార్పొరేటర్, కాలనీ వాసులు అందరూ కలిసి రాజేశ్వరి హరీష్ శంకర్రావు కు అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో శ్రీ సాయి నగర్ కాలనీ కుటుంబ సభ్యులు, డివిజన్ కాలనీ వాసులు, పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న కార్పొరేటర్ సింధు



**పటాన్ చెరు,విశాలభారతి:** భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గణనాథులను దర్శించుకున్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భారతి నగర్ డివిజన్ విద్యుత్ నగర్, ఫెన్సింగ్ ఏరియా లో కొలువుదీరిన గణనాథుల మండపాలను సందర్శించారు. వినాయకుడిని పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాటి సత్యనారాయణ, సీనియర్ నాయకులు దేవేంద్ర చారీ, నరేష్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు





- మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు
- విఘ్నేశ్వరుడికి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పూజలు



**పటాన్ చెరు,విశాలభారతి:** గణపతి నవరాత్రి ఉత్సవాలు పటాన్ చెరు నియోజకవర్గంలో భక్తి శ్రద్ధలతో, ఘనంగా జరుపుకుంటున్నారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామం, డివిన్ కాలనీ, సాయి ప్రియ కాలనీ, విజేత కాలనీలలో పలు వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాలకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాధాక్రిష్ణ, అశోక్, గోపాల క్రిష్ణ, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, సంగమేష్, తదితరులు పాల్గొన్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కౌన్సిలర్ సంతోష లక్ష్మారెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై గణనాథు డిని దర్శించుకొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**బండలగూడలో వైభవంగా గణేష్ శోభయాత్ర పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండలగూడలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్, రాజ్ పుత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన శోభాయాత్రలో వైభవంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. మార్క్స నగర్ కాలనీలో వినాయక మండపాన్ని సందర్శించి ఆమె పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ, మాజీ ఉప సర్పంచ్ సుశీల మ్మ, శివపాల్, రెహమాన్, రాజాసింగ్, సంజన, సుమన్ మధు, జంగులేష్, శ్రీశైలం, కె.శివ, కె. శ్రీను, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి మహాయాగంలో పాల్గొనండి

- విశ్వశాంతికై కృషి చెయ్యండి.
- బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి.



**షాద్ నగర్,విశాలభారతి:** శ్రీ శ్రీ శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వ హించబడుతున్నటువంటి 81 వ విశ్వశాంతి మహాయాగం మహోత్సవంలో అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేద్దామ ని బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి పిలుపునిచ్చా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి హిందువు, హిందూ సామ్రాజ్య స్థాపణకై పోరాటం సాగించాలన్నారు.షాద్నగర్ నియో జకవర్గ ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా, అనందంగా ఉండాలనే సంకల్పంతో అక్టో బర్ 26 నుండి నవంబర్ 8 వ తేది వరకు షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డు శ్రీ సాయి బాలాజీ టౌన్ షిప్ ఎదురుగా పట్టణ ప్రముఖులు పలబట్ల చెన్నరాములుకు చెందిన భూమిలో మహాయాగం, ఆయుత చండి యాగం శ్రీకృష్ణ పిఠాదీపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపనంద స్వామీజీ చేతులమీదుగా నిర్వహించబడునన్నారు. ఈ యాగం ముఖ్య ఉద్దేశం అతివృష్టి, అనావృష్టి, వంటి దుర్భర పరిస్థితులు నెలకొనకుండా, భూకంపాలు, సునామి లాంటి విపత్తులు ఏర్పడకుండా, సు పరిపాలన,అదేవిధంగా మహిళలకు రక్షణ కలగాలని, విద్యాభివృద్ధి, మేధస్సు పెరిగి ప్రజలు సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో ఈ యాగం నిర్వహించడం జరుగుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చవితి నవరాత్రులను పురస్కరించుకొని అల్వాల్ లోని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీ లో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద కాలనీవాసులు సత్యనారాయణ స్వామి వ్రతం జరుపుకున్నారు. వినాయక మండపంలో వ్రతం జరుపుకోవడం సంతోషంగా ఉందని కాలనీవాసులు వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కాలనీవాసులు పాల్గొన్నారు.



# మహనీయుల విగ్రహాలతో రాజకీయమా

- మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి
- మహానియులను అవమానించే విధంగా నాయకుల ప్రవర్తన.
- ఎత్తైన విగ్రహం ఏర్పాటు బాబా సాహెబ్ అంబెడ్కర్ కు వ్యతిరేకమా
- గ్రామంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజల అగచాట్లు
- వ్యక్తిగత ప్రతిష్టాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రజాప్రతినిధులు



**మేడ్చల్ ,విశాలభారతి:** గుండ్లపోచంపల్లి ము న్సిపాలిటీ చౌరస్తాలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు విషయంలో స్థానిక ప్రజల అభిప్రాయా లు తీసుకోకుండా రాత్రికి రాత్రే మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదని మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి అన్నారు. కొందరి వ్యక్తిగత ప్రతిష్టలకు మహ నీయుల విగ్రహాలను అడ్డంపెట్టుకుని ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్య అని విక్రమ్ రెడ్డి విమర్శించారు. గతంలో అంబెడ్క ర్ విగ్రహం ఏర్పాటు చేసినప్పుడు అప్పటి సర్పంచ్ ప్రజలకు ఇబ్బందులు చేస్తున్నాడని అనేక ఫిర్యాదు లు చేసి అడ్డుకునే ప్రయత్నం చేసినా నాయకులకు నేడు మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పవనే సంగతి గుర్తులే దా అని విక్రమ్ రెడ్డి ప్రశ్నించారు.బిజెపి మహనీ యుల విగ్రహాల ఏర్పాటుకు వ్యతిరేకం కాదని కొంతమంది వ్యక్తులు చేస్తున్న చర్యలకు మాత్రమే మేము వ్యతిరేకం అని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు పెరిగిన వాహనాలతో ట్రాఫిక్ ఇబ్బందు లతో ప్రజలు నరకం చూస్తుంటే ప్రజల సమస్యలను తొలగించాల్సిన ప్రజాప్రతినిధులు ఒకరితో ఒకరు పోటీపడి విగ్రహాలను ఏర్పాటు చేయడం గుండ్లపో చంపల్లిలో ప్రజలలో వేరే విధమైన చర్చలకు దారి తీస్తుందన్నారు.ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలపై పోరాడితే వారిపై ఫిర్యాదులు చేసే అధికారులకు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇంత జరుగుతు న్నా కళ్లు ముసుకుపోయాయ అని విమర్శించారు. బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహం కంటే ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేయాడాం డా॥అంబేద్కర్ కు వ్యతిరేకమా అని ప్రశ్నించారు.ప్రజల అసౌకర్యాని కి పాల్పడుతున్న వారికి ప్రజలు తప్పకుండా బుద్ధిచె ప్తారని ఆయన పేర్కొన్నారు.గుండ్లపోచంపల్లి ము న్సిపాలిటీ పరిధిలో పెరుగుతున్న జనాభా దృశ్యా ఇరుకుగా ఉన్న చౌరస్తాలో కాకుండా విగ్రహాలను వేరొక చోటుకు మార్చాలని ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరం సరస్వతి,స ముద్రాల హంసారాణి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి,జిల్లా నాయకులు కృష్ణ గౌడ్,నాయ కులు రవీందర్ గౌడ్, అర్జున్,మహేష్,అభిలాష్,న వీన్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ

## మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

**మేడిపల్లి,విశాలభారతి:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి ...తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తి ని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భం గా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అమరవీరుల స్తూపం వద్ద వారి చిత్రపటా నికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి. పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.
తెలంగాణ ప్రజల చైతన్యమూర్తి చాకలి ఐలమ్మ గారి ఆశయాల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతోందని తెలియజేసుకుంటూ ఆ ధైర్యశాలి జయంతి సందర్భంగా జోహార్లం టూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల సాయులు, జావీద్ ఖాన్, ఎల్లయ్య, బాల నర్సింహా, పద్మ, రమేష్,రాము, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛత ఉద్యమంలో భాగస్వామం కావాలి

- స్వచ్ఛత హీ సేవా 2023 అవగాహన
- కార్యక్రమంలో పాల్గొన కమిషనర్ త్రిల్లేశ్వర్ రావ్

**మేడ్చల్ ,విశాలభారతి:** స్వచ్ఛత హీ సేవా 2023, ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 లో భాగంగా మేడ్చల్ పట్టణాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలనే ఉద్దేశ్యంతో, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ టిఎస్‌విఎన్ త్రిల్లేశ్వర్ రావ్ ఆదేశానుసారం మున్సిపల్ అధికారులు 1,9,11,16 వార్డులలో స్వచ్ఛత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారులు ప్రజలతో స్వచ్ఛ భారత్ ఆరోగ్య భారత్ ప్రతిజ్ఞ చేయించారు. పట్టణ ప్రజలంతా స్వచ్ఛత ఉద్యమంలో భాగం పంచుకోవాలని కమిషనర్ కోరారు. పట్టణంలోని ప్రతి వార్డు, ప్రతి వీధి అంతటా స్వచ్ఛతను పాటించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండడం సాధ్యం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంగేటి లావణ్య హనుమంత్ రెడ్డి, నడికొప్పు ఉమా నాగరాజు, నాయకులు శ్రవణ్ కుమార్ గుప్తా, నడికొప్పు నాగరాజు, ఇంచార్జ్ ఆర్ ఓ రామ్ చందర్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, మున్సిపల్ ఆర్పీలు స్థానిక వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ప్రశాంతంగా సాగేలా చర్యలు

- సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

**హైదరాబాద్, విశాల భారతి:** నిమజ్జనం ప్రశాంతంగా సాగేలా అదనపు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అన్నారు. రాచకొండ పరిధిలో జరుగనున్న గణేష్ నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయవలసిన భద్రతా ఏర్పాట్ల గురించి సీపీ డీఎస్ చౌహాన్ మీడియా సమక్షంలో తెలియజేశారు. వినాయక చవితి మూడు కమీషనరేట్ల పరిధిలో పెద్ద పండుగ అని, నగర వ్యాప్తంగా గతఏడాది కంటే ఏడాది రికార్డు స్థాయిలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారని అన్నారు. గణేష్ నిమజ్జనానికి అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, వినాయక చవితి ఉత్సవాల కోసం నెలరోజుల ముందు నుండే మా సిబ్బందిని సన్నద్ధం చేశామని పేర్కొన్నారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని రోడ్ వర్క్స్, ఎలక్ట్రికల్ వర్క్స్ అన్ని పూర్తి చేశామని, విద్యుత్ కనెక్షన్స్ విషయంలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించామన్నారు. గణేష్ మండప నిర్వహణ చేసే వారితో మీటింగ్ ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకున్నామని అన్నారు. గత సంవత్సరం రాచకొండ కమిషనర్ పరిధిలో 9000 విగ్రహాలు ప్రతిష్టిస్తే ఈ సారి 11000 పైచిలుకు విగ్రహాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. నిమజ్జనం ఏర్పాట్లు, రూట్ మ్యాప్ సిద్ధం చేయడం కోసం సులభంగా ఉంటుందనే ఉద్దేశంతో వినాయక



విగ్రహాలను ప్రతిష్టించడానికి ముందు ఈసారి నిర్వహకులతో ఇంటిమేషన్ ఫామ్ తీసుకున్నామని, ఇంటిమేషన్ ఫామ్ తీసుకోవడం వల్ల ఎన్ని విగ్రహాలు ప్రతిష్టించారు, ఎన్ని రోజులకు , ఎక్కడ నిమజ్జనం చేస్తున్నారనే విషయంలో క్లారిటీ ఉంటుందని తెలిపారు. లోకల్ గా ఉండే ఛాలెంజ్ లను దృష్టిలో ఉంచుకొని ఈసారి అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నామని, అన్ని చెరువులను సందర్శించి ఇప్పటికే క్రేన్లను ఏర్పాటు చేశామని, పెద్ద పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేశారు కాబట్టి వాటిని లిఫ్ట్ చేయడానికి ప్రత్యేకంగా మొబైల్ క్రేన్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. క్రేన్ ఆపరేటర్ విధిగా ఎనిమిది గంటలు డ్యూటీలో ఉండాలని ప్రణాళికను సిద్ధం చేశామని, రెండు క్రేన్లకు కలిపి అదనంగా మరో క్రేన్ ఆపరేటర్ని నియమించామని తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నిమజ్జనం ఏర్పాట్లు చేస్తున్నామని, 56 చెరువుల వద్ద ఇప్పటికే నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ప్రతి విగ్రహానికి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పెద్ద విగ్రహాలకు ఒక కానిస్టేబుల్ హోంగార్డుతో భద్రత ఏర్పాటు చేసామని, మొత్తం కమిషనరేట్ పరిధిలో 228 పికెట్ ఏరియాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. భక్తులకు సమస్యలు లేకుండా, నిమజ్జనం సమయంలో మొబైల్ టాయిలెట్స్, అంబులెన్స్ లతో పాటు మెడికల్ టీంలు ఏర్పాటు చేశామని, ఆర్టీసీ నుండి మెకానికులను , అదనంగా డ్రైవర్లను కూడా అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అసాంఘిక శక్తులు, దొంగతనాలను అరికట్టడానికి మరియు మహిళా భద్రత కోసం రూట్ టాప్, షీ టీమ్స్, మఫ్టీ పోలీస్ లతో డేగ కన్నుతో భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. మద్యం సేవించి నిమజ్జనం కోసం రావద్దని ప్రజలను అభ్యర్థించారు. నిమజ్జనం సందర్భంగా నిఘా కోసం సుమారుగా 3600 సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని, ఉప్పల్, నేరేడ్మెట్, ఎల్బీ నగర్ లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం కోసం 6,000 మంది పోలీస్ సిబ్బందిని భద్రత విధుల్లో నియమించామని, మరో 1000 మంది అదనపు సిబ్బందిని కూడా జిల్లాల నుంచి రప్పించామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా కమిషనరేట్ పరిధిలో కొన్ని ఏరియాలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, ప్రజలు వాహన దారులు గమనించాలని సూచించారు. చివరగా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరగడానికి పోలీసులకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## ఆ గణేశుడి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలి

**మాజీ జెడ్ పి టి సి: కోలన్ బాల్ రెడ్డి.**

**జిన్నారం,విశాలభారతి:** ఆదిదేవుడు ఆ గణేశుడు ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని జిన్నారం మాజీ జెడ్ పి టి సి కోలన్ బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కె.వి.ఆర్ కాలనీలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అందరూ ఐకమత్యంగా ఉండి నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్మికులకు సంఘీభావం

**హైదరాబాద్, విశాల భారతి:** రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్‌చౌరస్తాలో ఆశావర్కర్లు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు ధర్నాలపై కేసీఆర్ చలించకుండా మొద్దు నిద్రావస్థలో ఉన్నట్టు నటిస్తున్నారని, కేసీఆర్ వాలకం దున్నపోతు మీద కురిసిన వర్షంలా ఉందన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడిన ఆశా వర్కర్ల గోడు వినిపించట్లేదా అని ప్రశ్నించారు. గర్భిణులకు శిశువులకు ఏళ్ల తరబడిగా సేవ చేస్తున్న ఆశా వర్కర్లను పట్టించుకోవట్లేరని వాపోయారు. కేసీఆర్ వెంటనే ఆశావర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలని వారి శ్రమకు తగిన పారితోషకం జీతం ఇవ్వాలని వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఏఎస్ఐ పీఎఫ్ సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర



మంలో సత్యనారాయణ ముదిరాజ్, సాబాధ విజయ్ కుమార్, కిరణ్ చారి, రాజు , పైల్వాన్ మాణిక్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి మిత్ర సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి

**జిన్నారం,విశాలభారతి:** సఫాయి మిత్ర సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ సంగారెడ్డి తో కలిసి కమిషనర్ మరియు డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు అక్టోబర్ 2 వరకు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా సఫాయిమిత్ర పేరిట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా




ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ శ్రీధర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాధిక, మున్సిపల్ సిబ్బంది వైద్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ వెంచర్ పై చర్యలు చేపట్టాలి

**డి ఆర్ ఓ కి వినతి పత్రాన్ని అందజేసిన వార్డు సభ్యులు**

**జిన్నారం, విశాలభారతి:** సౌఖ్య ఎలైట్ పేరుతో అక్రమంగా వెలుస్తున్న వెంచర్ యజమానులపై చర్యలు చేపట్టాలని గడ్డపోతారం పంచాయతీ వార్డు సభ్యులు డిఆర్ఓ కి వినతి పత్రాన్ని అందజేశారు. గడపతారం పంచాయతీ చెట్ల పోతారం లో ఇటీవల సంచలనం రేపిన సౌఖ్యా ఎలైట్ వెంచర్ యజమానులు పలువురికి ప్రలోభ పెట్టి నిరుపేదలకు మోసం చేసి ధనార్జన ధ్యేయంగా దొడ్డిదారిలో పోయి సుమారు 35 ఇంటి నెంబర్లు కేటాయించారని అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడి ప్రజలకు మోసం చేస్తున్న సౌఖ్యా ఎలైట్ వెంచర్ యజమానులపై చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని వినపత్రంలో వారు పేర్కొన్నారు.



## క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం

**హైదరాబాద్, విశాల భారతి:** టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డా ఎస్ఎం ముజీబ్ఆధ్వర్యంలో మంగళవారం ఎంఎన్ జే క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో మారుమూల ప్రాంతం నుంచి చికిత్స కోసం వచ్చిన 600 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తల్లిదండ్రుల పేరుమీద ప్రతి నెల నాలుగు సార్లు క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని ముజీబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కే.ఆర్.రాజ్ కుమార్ , సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, బొల్లి గిద్ద శంకర్ ,ముఖీం ఖురేషి, ఆసుపత్రి సభ్యులు శివకుమార్, శేఖర్, నాలుగో తరగతి యూనియన్ నాయకులు ఎం.ఏ.ముజీబ్, జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, మరియు మొహమ్మద్ హబీబ్ చావుష్ పాల్గొన్నారు.





# గణేష్ ఉత్సవాలు ఆధ్యాత్మికతకు ప్రతీకలు

**రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్**

**పటాన్ చెరు(రామచంద్రాపురం)విశాల భారతి**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నాగేష్ అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లేక్ వ్యూ అపార్ట్మెంట్స్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కార్పొరేటర్ పుష్ప నగేష్ సందర్శించి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి జరుపుకునే వినాయక చవితి ఉత్సవాలతో ఆధ్యాత్మికత వెల్లి విరుస్తుందన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సహాల మధ్య జరుపుకోవాలని కోరారు. చిన్నారులకు హైందవ సంప్రదాయాలు, పురాణాలు, ఇతిహాసాల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

**అలరించిన చిన్నారుల నృత్యాలు..**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవి శ్రీ చైతన్య లహరి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు చిన్నారులకు కార్పొరేటర్ పుష్ప నగేష్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో డాన్స్ అకాడమీ నాట్య గురువు పద్మజ, మండప నిర్వాహకులు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# విహారిక కాలనీలో గణపతిని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ విహారిక కాలనీ రోడ్ నెంబర్ 2 యందు ప్రతిష్టించిన గణపతిని స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు చమకూర మల్లారెడ్డి ,మేయర్ జక్క వెంకట్ రెడ్డి గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి ,కార్యదర్శి రాజ్ కుమార్ నాయక్,డివిజన్ నాయకులు,పెద్దలు,మహిళలు,కాలనీ వాసులు,యువకులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



# 'గణనాథుడికి ప్రత్యేక పూజలు'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి సందడి చేశారు. రాధాకృష్ణ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నెలకొల్పిన గణనాథుడిని ప్రశాంత్‌రెడ్డి సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు కొత్తకుర్మ కార్తీక్‌శ్వేత దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బంటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, మాజీ సర్పంచ్ చెవుల దశరథ, సీనియర్ నాయకులు వస్పరి బాబయ్య, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అశ్విని, కొల్లూరు నిరంజన్‌రెడ్డి, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ

**విగ్రహాన్నికి నివాళులర్పించిన మంత్రి మల్లారెడ్డి**

**మేడ్చల్,విశాలభారతి:** తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ, బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మేడ్చల్ మేడ్చల్ పట్టణంలోని గ్రంథాలయం వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి, మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తూ సబ్బండ వర్గాల త్యాగాలను స్మరించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు పంజగారి ఆంజనేయులు రజక, మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ టి ఎస్ వి ఎన్ త్రిలేశ్వర్, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ జాకట దేవరాజ్, కౌడే మహేష్ కురుమ, తుడుం గణేష్,పెంజర్ల స్వామి యాదవ్,రామన్నగారి మణికంఠ గౌడ్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్,మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి, మేడ్చల్ మండల యం పి పి వీర్లపల్లి రజిత రాజ మల్లారెడ్డి,మేడ్చల్ మండల జెడ్పీటీసీ అమ్మగారి శైలజా విజయానంద రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,మేడ్చల్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చీర్ల దయానంద్ యాదవ్,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉదండపురం సత్యనారాయణ, పానుగంటి రవీందర్, దుబ్బ రామస్వామి ముదిరాజ్, మోనార్క్ రజక సంఘం నాయకులు పంజగారి మల్లేష్, మామిండ్ల సత్యనారాయణ, మల్లికార్జున్, వేణు, నర్సింగ్ రావు, పాండు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బి.సైదులు కు ఓయూ డాక్టరేట్

**ఓయూ,విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం, సైన్స్ కళశాల, స్టాటిస్టిక్స్ విభాగం లో పీహెచ్డీ పూర్తి చేసిన బి.సైదులు నాయక్ ఓయూ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఖమ్మం జిల్లా,మధిర నియోజకవర్గ పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన సైదులు డా.ఎం. రాఘవేంద్ర శర్మ, (డిపార్ట్మెంట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ) పర్యవేక్షణ లో " పర్సుయన్స్ ఆఫ్ అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ ఉసింగ్ ఫోర్ కాస్టింగ్ మోడల్స్ " అనే అంశంపై పరిశోధనకు పూర్తి చేశారు.డా. బి. సైదులు ,ఎం ఎస్సి ని ,నేడు పీహెచ్డీ ని డిపార్ట్మెంట్ ఆఫ్ మాథమాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, పూర్తి చేసి ప్రస్తుతం ఓయూ సైఫాబాద్ సైన్సు కళాశాలా లో పార్ట్ టైమ్ లెక్చరర్ గా పని



చేస్తున్నారు.సైదులు ఓయూలో విభాగం లో అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, అయిన గ్రామస్తులు అభినందించారు. డా .సైదులు కడుపేద గిరిజన కుటుంభం లో పుట్టి పీహెచ్డీ అందుకున్నారు.



# సీసీఎంబీ ఓపెన్ డే

**- పాల్గొన్నా 7000 మంది విద్యార్థులు**

**ఓయూ,విశాలభారతి:** సిఎస్ఐఆర్ 82వ, ఫౌండేషన్ డే సందర్భంగా మంగళవారం తార్నాక సీసీఎంబీ నిర్వహించిన ఓపెన్ డే లో వివిధ స్కూల్స్,కాలేజ్ విద్యార్థులతో పాటుగా పరిశోధన సంస్థ ల నుండి మేధావులు సుమారు 7000 మంది పాల్గొన్నారు. సీసీఎంబీ లో నిర్వహిస్తున్న పరిశోధనలు, ల్యాబ్స్ తో పాటుగా ఓపెన్ డే సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్ విద్యార్థులు ఆసక్తి గా తిలకించారు. విద్యార్థుల్లో సైన్సు మరియు పరిశోధన లవైపు దృష్టి సారించటానికి ప్రతి సంవత్సరం ఇలా ఓపెన్ డే ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇక్కడ జరుగుతున్న పరిశోధన లు ల్యాబ్స్ తిలకించటానికి అవకాశం ఇస్తామన్నారు.

# ఓయూలో నేడు లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**- రాజు నేత**

**ఓయూ,విశాలభారతి:** మూడు తరాల ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర ఉద్యమ కారుడు, ఆజన్మాంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ, జయంతి వేడుకలు నేడు 9 గంటలకు,ఓయూఆర్ట్స్ కాలేజ్ వద్ద నిర్వహించనున్నట్లు రాజు నేత ఒక ప్రకటన లో పేర్కొన్నారు. విద్యార్థులు ఉద్యోగులు, అధిక సంఖ్యలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అయిన కోరారు.